తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
జనరల్ న్యూస్
శుక్రవారం
24 - 01 - 2025
2


## రాహుల్ గాంధీకి అనారోగ్యం

రాహుల్ గాంధీ నిర్వహించాల్సి ఉంది. అయితే అనారోగ్యం కారణంగా వైద్యుల సూచన మేరకు ఈ ప్రచార సభ రద్దైందని కాంగ్రెస్ పార్టీ ఢిల్లీ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మాదిపూర్‌లో రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీ షెడ్యూల్ ప్రకారం జరుగుతుందని చెప్పారు. భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించే అవకాశం ఉందని అన్నారు. కాగా, సదర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ఇందర్‌లోక్ మెట్రో స్టేషన్ సమీపంలో బుధవారం జరిగిన ఎన్నికల ర్యాలీకి రాహుల్ గాంధీ హాజరుకాలేదు. ఆయన పాల్గొనాల్సిన మూడు ప్రచార సభల్లో రెండు రద్దయ్యాయి. దీంతో ముస్లిం ఓటర్ల విభజనకు కారణం కాకుండా రాహుల్ గాంధీ ఆప్‌కు సహకరిస్తున్నట్లు వదంతులు వినిపిస్తున్నాయి.

మరోవైపు ఢిల్లీ కాంగ్రెస్ చీఫ్ దేవేందర్ యాదవ్ దీనిని ఖండించారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాము సొంతంగానే పోటీ చేస్తున్నట్లు తెలిపారు. తాము ఏ పార్టీకి మద్దతు ఇవ్వడం లేదని అన్నారు. రిపబ్లిక్ డే తర్వాత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో సహా ఇతర పార్టీ నేతలు ఢిల్లీలో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తారని చెప్పారు.

## సుప్రీంకోర్టుకు నీళ్ల పంచాయతీ

మొదటిపేజీ తరువాయి బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఇటీవల కీలక నిర్ణయం తీసుకుంది. విభజన చట్టం ప్రకారం నీటి వాటాల పంపకంపై రెండు రిఫరెన్స్‌లను ట్రిబ్యునల్‌లో రెండు తెలుగు రాష్ట్రాలు దాఖలు చేశాయి. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ మధ్య నీటి పంపకాలు చేస్తూ... ఇప్పటికే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వెలువరించింది. 2014లో రాష్ట్ర విభజన తర్వాత తలెత్తిన కృష్ణా నదీ నీటి పంపకాలపై ట్రిబ్యునల్‌ను తెలంగాణ ప్రభుత్వం ఆశ్రయించింది. కృష్ణానది తమ భూభాగంలోనే ఎక్కువ ప్రవహిస్తుంది కాబట్టి... రాష్ట్ర విభజన చట్టం ప్రకారం తమకు 70 శాతం నీటి వాటా ఉండాలని... లేనిపక్షంలో రెండు రాష్ట్రాలకు 50 శాతం చొప్పున నీటిని పంపిణీ చేయాలని తెలంగాణ ప్రభుత్వం కోరింది. ఈ వ్యవహారంపై ట్రిబ్యునల్ తేల్చక ముందే... 2023 అక్టోబర్ 10న కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసిన విషయం తెలిసిందే. రాష్ట్ర విభజన చట్టం ప్రకారం ఏపీ, తెలంగాణ మధ్యనే నీటి పంపకాలను తేల్చాలని, దానిపైనే విచారణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ... సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం పిటిషన్‌ను దాఖలు చేసింది. తమ ముందు ఉన్న రెండు రిఫరెన్స్‌లలో... 2023లో కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ రిఫరెన్స్ పైనే ముందుగా విచారణ చేపడుతామని ఈనెల 16న కృష్ణా ట్రిబ్యునల్ తేల్చి చెప్పింది. ట్రిబ్యునల్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టులో ఏపీ ప్రభుత్వం ప్రస్తావించింది. ఫిబ్రవరి 19న ట్రిబ్యునల్ రెండు రిఫరెన్స్‌లనే విచారణకు తీసుకుంటామని చెప్పిన విషయాన్నిసుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లింది. తమ



పిటిషన్‌పై త్వరగా విచారణ చేపట్టాలని ఏపీ న్యాయవాదులు కోరారు. ఏపీ ప్రభుత్వం ప్రస్తావనను పరిగణనలోకి జస్టిస్ సూర్యకాంత్ , జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌ల ధర్మాసనం తీసుకుంది. ఫిబ్రవరి 13న మధ్యాహ్నం 2గంటలకు తదుపరి విచారణను చేపట్టనున్నట్లు సుప్రీంకోర్టు ప్రకటించింది.

## ముంబై పాఠశాలకు బాంబు బెదిరింపులు

మొదటిపేజీ తరువాయి వచ్చింది. బెదిరింపు మెయిల్‌తో వెంటనే అప్రమత్తమైన పాఠశాల యాజమాన్యం పోలీసులకు సమాచారం అందించింది. రంగంలోకి దిగిన పోలీసులు బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందంతో పాఠశాలకు చేరుకుని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. అయితే, ఈ సోదాల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ, అనుమానాస్పద వస్తువులూ లభించలేదు. బెదిరింపు మెయిల్‌ను పంపిన వ్యక్తి అందులో అఫ్జల్ గ్యాంగ్ పేరును ప్రస్తావించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వెల్లడించారు.

## అమెరికాలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు, హంతకులు

మొదటిపేజీ తరువాయి ఉగ్ర సంస్థలుగా అభివర్ణించారు. హౌతీ రెబల్స్‌ను కూడా తీవ్రవాద గ్రూపుగా ట్రంప్ పేర్కొన్నారు.దేశంలో వేల సంఖ్యలో ఉగ్రవాదులు ఉన్నారని, వేల వేల సంఖ్యలో హంతకులు కూడా ఉన్నారని, వారందర్నీ ఆణిచివేయనున్నట్లు ట్రంప్ తెలిపారు. అమెరికాలో ప్రస్తుతం 11 వేల మంది హంతకులు జీవిస్తున్నట్లు చెప్పారు. దాంట్లో 48 శాతం మంది.. ఒకరి కన్నా ఎక్కువ మందిని హతమార్చినట్లు ఆయన పేర్కొన్నారు. విదేశాల్లో జైళ్లలో ఉన్న వారు అమెరికాకు వచ్చేస్తున్నట్లు తెలిపారు. వెనిజులాలో క్రైం రేటు 78 శాతం తగ్గినట్లు ట్రంప్ చెప్పారు. విదేశాల్లోని వీధి గ్యాంగ్‌లు ఇప్పుడు అమెరికాకు వచ్చేశాయని, ఆ ముఠాల ఆగడాలను కొలరాడో, లాస్ ఏంజిల్స్‌లో చూస్తున్నట్లు ట్రంప్ తెలిపారు.పీవ్ రీసెర్చ్ సెంటర్ ప్రకారం.. అమెరికాలో 40 లక్షల మంది మెక్సికన్లు అక్రమంగా జీవిస్తున్నారు. 2022లో సరిహద్దు ద్వారా సుమారు లక్షన్నర మంది మెక్సికన్లు అమెరికాలోకి ప్రవేశించినట్లు తెలుస్తోంది. అమెరికాకు వలస వెళ్తున్న వారిలో భారత్, చైనా, వెనిజులా, క్యూబా, బ్రెజిల్, కెనడా దేశస్థులు ఉన్నారు.

## ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి అంతస్తు రేలింగ్ నుంచి కిందకు దూకాడు. తీవ్రంగా గాయపడ్డ అతడిని ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యలో చనిపోయాడు. అయితే విద్యార్థి ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. విషయం తెలుసుకున్న విద్యార్థి సంఘాలు కళాశాల ఎదుట ఆందోళనను నిర్వహించాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కళాశాల ఎదుట బందోబస్తును ఏర్పాటు చేశారు.

## దావోస్ లో తెలంగాణ ధమాక

మొదటిపేజీ తరువాయి పారిశ్రామికవేత్తలతో నిర్వహించిన సమావేశాలన్నీ విజయవంతమయ్యాయి. హైదరాబాద్లో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యమివ్వటం ప్రపంచ దిగ్గజ పారిశ్రామికవేత్తలను అమితంగా ఆకట్టుకుంది. దీంతో పాటు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం, మెట్రో విస్తరణకు ప్రభుత్వం ఎంచుకున్న భవిష్యత్తు ప్రణాళికలు పెట్టుబడుల వెల్లువకు దోహదపడ్డాయి. రాష్ట్ర ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ రైజింగ్ 2050 విజన్ గేమ్ ఛేంజర్గా నిలిచింది. అన్ని రంగాలకు అనుకూలమైన వాతావరణమున్న హైదరాబాద్ గ్రేటర్ సిటీ పెట్టుబడుల గమ్యస్థానంగా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సరళతర పారిశ్రామిక విధానంతో పాటు ఇటీవల ప్రకటించిన క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ ప్రపంచ పారిశ్రామికవేత్తలను దృష్టిని ఆకర్షించింది. దేశ విదేశాలకు చెందిన పేరొందిన పది ప్రముఖ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకుంది. ఐటీ, ఏఐ, ఇంధన రంగాల్లో అంచనాలకు మించినట్లుగా భారీ పెట్టుబడులను సాధించింది. దావోస్ లో వరుసగా మూడు రోజుల



పాటు ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాల ప్రకారం రూ.1.32 లక్షల కోట్ల పెట్టుబడులతో పాటు రాష్ట్రంలో దాదాపు 46 వేల మంది యువతకు ఉద్యోగాలు లభించనున్నాయి.

## ప్రీ ఫైనల్ పరీక్షల తేదీలు ఖరారు

మొదటిపేజీ తరువాయి ప్రీ ఫైనల్ పరీక్షల తేదీలను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్ ఖరారు చేసింది. ఈ మేరకు పరీక్షల షెడ్యూల్‌ను విడుదల చేసింది. మార్చి 6వ తేదీ నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రతి రోజు మధ్యాహ్నం 1.15 నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు కొనసాగనున్నాయి.ఫిజికల్ సైన్స్, బయోలాజికల్ సైన్స్ పరీక్షలను గంటన్నర వ్యవధిలోనే నిర్వహించనున్నారు. ఇక ఎస్సెస్సీ వార్షిక పరీక్షలను మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు.

## నేనే చంపాను.. మీ వద్ద సాక్ష్యాలున్నాయా?

మొదటిపేజీ తరువాయి టున్నారు. అసలు.. గురుమూర్తి చెబుతున్నది వాస్తవమేనా? మృతదేహాన్ని ముక్కలుగా నరికి, ఉడికించి, వాటిని ఎండబెట్టి దంచి.. ఆ పొడిని చెరువులో కలిపేసి ఉంటాడా? లేదూ.. తమను తప్పుదోవ పట్టించేందుకు అల్లిన కట్టుకథ కాదు కదా? విచారణలో గురుమూర్తి పొంతనలేని సమాధానాలు చెబుతుండటంతో పోలీసులు ఈ కోణంలోనూ ప్రశ్నలు వేసుకుంటున్నారు. గురుమూర్తి ఉంటున్న ఇంటి నుంచి అవశేషాలను పడేసినట్లుగా చెబుతున్న జిల్లెలగూడ చెరువు వరకు ఉన్న అన్ని సీసీ కెమెరాల డీవీఆర్‌లనూ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జనవరి 16 నుంచి మాధవి కదలికలు ఎక్కడా కనిపించకపోవడంతో ఇంట్లోనే ఆమె హత్య జరిగి ఉంటుందని నిర్ధారణకు వచ్చారు. శరీర భాగాలను డ్రైనేజీలో వేశాడేమో అనే అనుమానంతో పోలీసులు బుధవారం పరిసర ప్రాంతాల్లోని అన్ని డ్రైనేజీ మ్యాన్ హోళ్లను తెరిపించి పరిశీలించారు. అయినా ఎలాంటి ఆధారాలు లభించలేదు. బుధవారం వరకు గురుమూర్తిని మీర్‌పేటలోనే పోలీసులు విచారించారు. విషయం బయటకు పొక్కడంతో అదే రోజు రాత్రి అతడిని ఓ రహస్య ప్రదేశానికి తీసుకెళ్లి విచారణ జరుపుతున్నట్లు సమాచారం! గురువారం రాత్రి వరకు కూడా పోలీసులు ఈ కేసుకు సంబంధించి పెదవి విప్పకపోవడం గమనార్హం! భార్యను గురుమూర్తి ఇంట్లోనే హత్య చేసి ఉంటాడనే అనుమా నాలకు బలం చేకూరేలా అతడు ఉంటున్న ఇంట్లోని వంటగదిలో మాంసం నరికే చెక్క మొద్దు కనిపించింది. గురుమూర్తి అద్దెకుంటున్న ఇంటి యజమాని, తన కుటుంబంతో కలిసి రెండు నెలల క్రితం బెంగళూరుకు వెళ్లినట్లు తెలిసింది. పోలీసులు ఆయన్ను పిలిపించి కొంత సమాచారం సేకరించినట్లు తెలిసింది. అనం తరం ఆయన మళ్లీ ఇంటికి తాళం వేసుకుని బెంగుళూరు వెళ్లిపోయారు. ఆ భవనం రెండో అంతస్తులోని ఓ పోర్షన్‌లో గురుమూర్తి కుటుం బం ఉంటోంది. ఆ ఇంటికి కూడా పోలీసులు తాళం వేశారు. అయితే వంటగది కిటికీలో నుంచి లోపలికి చూస్తే కిచెన్ ప్లాట్‌ఫామ్ మీద మాంసం నరికే చెక్క మొద్దు, పక్కన ఓ మద్యం బాటిల్, పళ్లెంలో చుడ్వా కనిపించాయి. ఓ





సెల్ఫ్‌లో రెగ్యులర్‌గా వాడే చిన్న కుక్కర్ కనిపించింది. అయితే.. 50 కిలోలు ఉండే మనిషి మాంసాన్ని ఆ కుక్కర్‌లో ఉడికించడం సాధ్యమయ్యే పనేనా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పైగా ఇంట్లో ఎలాంటి రక్తం మరకలు లేకపోవడం, వాసన కూడా రాకపోవడం పోలీసులను ఆలోచనలో పడేసింది. ఉడికించిన మాంసం ముక్కలతో పాటు ఎముక లను ఎండబెట్టినట్లుగా ప్రచారం జరుగుతు న్నప్పటికీ అక్కడ ఎండ ప్రసరించే ఛాయలే లేకపోవడంతో దీనికి బలం చేకూరడం లేదు. పోలీసులు ఏ ప్రశ్న అడిగినా గురుమూర్తి పొడి పొడిగానే సమాధానాలు చెబుతున్నట్లు తెలిసింది.

## అదానీ వ్యవహారంపై చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతి పెద్ద జోక్

**తొలిఅడుగు,** అమరావతి : వైఎస్ జగన్ పాలనలో అదానీతో జరిగిన విద్యుత్ ఒప్పందాలపై చంద్రబాబు మాటలు ఈ దశాబ్దపు అతిపెద్ద జోక్ అని ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అభివర్ణించారు. అన్ని ఆధారాలు కళ్ళముందు కనిపిస్తుంటే, ఇంకా కచ్చిత సమాచారం కావాలని అడగటం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నట్లేనని ట్విటర్‌లో ఆరోపించారు. చంద్రబాబు ప్రతిపక్షంలో ఉండగా ఏ సమాచారంతో విద్యుత్ ఒప్పందాలపై కోర్టుకి వెళ్ళారు ? అదానీతో చేసుకున్న ఒప్పందాల్లో అవినీతి దాగి ఉందని ఎందుకు అన్నారని ప్రశ్నించారు. అదానీ పవర్ ఎక్కువ రేటు పెట్టి కొనడంతో రాష్ట్ర ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడిందని , తాడేపల్లి ప్యాలెస్ వేదికగా రాష్ట్రాన్ని అదానీకి దోచి పెడుతున్నారని ఎందుకు ఆరోపణలు చేశారని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా అదానీ మీకు శత్రువు. అధికార పక్షంగా అదే అదానీ మిత్రుడయ్యాడని ఎద్దేశా చేశారు. అదానీ పవర్ తో చేసుకున్న అగ్రిమెంట్ వెనుక స్వయంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రూ.17వందల కోట్లు ముడుపులు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. అమెరికన్ దర్యాప్తు సంస్థ ఎఫ్‌బీఐ కూడా స్పష్టంగా రిపోర్ట్ ఇచ్చిందని, అమెరికన్ కోర్టుల్లో అదానీపై కేసులు కూడా పెట్టారని గుర్తు చేశారు . అధికారం దగ్గర పెట్టుకుని నిజాలు తేల్చాల్సిన బాధ్యతను చంద్రబాబు మరిచారని, కనీసం ఒప్పందాల్లో ఏం జరిగిందో తేల్చడానికి ఏసీబీని రంగంలోకి దించకపోవడం అదానీని కాపాడుతున్నారనే దానికి నిదర్శనమని పేర్కొన్నారు. అదానీపై చర్యలకు భయపడుతున్నారని, మోదీ డైరెక్షన్ లో విషయాన్ని పక్కదారి పట్టిస్తున్నా రని మండిపడ్డారు. అదానీతో మీకు కూడా రహస్య అజెండా లేకపోతే, ప్రజలపై లక్ష కోట్ల రూపాయలు భారం పడే అదానీ విద్యుత్ ఒప్పందాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

# గ్రామసభలో గందరగోళం



తొలిఅడుగు, చిన్నకోడూరు, జనవరి 23 : చిన్నకోడూరు మండల కేంద్రంలో గందరగోళం మధ్యన ప్రజా పాలన గ్రామసభ జరగడం జరిగింది ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ పంచాయతీ సెక్రెటరీ రెవెన్యూ డిపార్ట్మెంట్ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ అంగన్వాడి టీచర్లు ఆశా కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలు బిసిసెల్ మండల అధ్యక్షుడు చిరంజీవి గణేష్ గౌడ్ గుడుమల్ల మల్లేశం మహేష్ తదితరులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు అలాగే టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ ఎంపిటిసిల ఫోరంలో మండల అధ్యక్షుడు ఇట్టబోయిన శ్రీనివాస్ జంగిటి శ్రీనివాస్ సుధాకర్ రఘు రాజశేఖర్ మన్నే ఆనంద్ అందరూ పాల్గొన్నారు.

# అర్హులందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు ఇస్తాం

**- తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



తొలిఅడుగు, కల్వకుర్తి, జనవరి 23 : తలకొండపల్లి మండలం జనవరి 23 తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో పడకల్, లింగరావుపల్లి, పేద్దుర్ తాండ లలో ఏర్పాటుచేసిన గ్రామసభలలో పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి , తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ అర్హులందరికీ రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, ప్రజా ప్రభుత్వంలో స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో మంజురు చేయిస్తాం అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎంపిడిఓ శ్రీకాంత్, నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాంగ్రెస్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు ఎం. అంజయ్య గుప్తా, అజీమ్,శ్యామ్ సుందర్ రెడ్డి, అంగన్వాడి టీచర్లు, అగ్రికల్చర్ అధికారులు, వివిధ గ్రామాల నాయకులు యాదయ్య, జగ్గారెడ్డి, గ్రామ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ పట్టణంలోని బాణాపురంలో నిర్మాణం చేస్తున్న బైపాస్ రోడ్డుకు అండర్ పాస్ రోడ్డు ను నిర్మించాలి



తొలిఅడుగు, జనగామ, జనవరి 23 : జనగామ పట్టణంలోని బాణాపురం ఇందిరమ్మ ఇండ్ల వద్ద నిర్మిస్తున్న బైపాస్ రోడ్డుపై అండర్పాస్ బ్రిడ్జిని నిర్మించాలని సిపిఎం సిపిఐ జిల్లా కార్యదర్శిలు మోకు కనకా రెడ్డి సిఎచ్ రాజా రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రోజున సిపిఎం సిపిఐ జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా బృందం బైపాస్ రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...హైదరాబాద్ ఎన్ హెచ్ హైవే 163 నుండి పసరమడ్ల సిద్దిపేట్ రోడ్డు వరకు నిర్మాణం చేస్తున్న ఔటర్ బైపాస్ రోడ్డు వల్ల బాణాపురం వద్ద రోడ్డును డమ్మీ చేసి రైల్వే ట్రాక్ నుండి సర్వీస్ రోడ్డు మీదుగా మళ్లీ బాణాపురం పోచమ్మ గుడి వద్ద ఉన్న పాత రోడ్డుకు చుట్టూ తిరిగి రావడం వల్ల ప్రజలకు ఇబ్బంది ఏర్పడుతుందని ముఖ్యంగా ఈరోడ్డు గుండా బాణాపురం ఇందిరమ్మ కాలని ఫేస్ వన్ ఫేస్ టు ఫేస్ త్రీ లకు అలాగే ఎసిరెడ్డి డబల్ బెడ్ రూమ్ కాలనీలలో ఇండ్లు కట్టుకున్న వేలాది పేద ప్రజలతోపాటు ఎల్లంల సిద్దేంకి చౌదరపల్లి పెద్దరామచర్ల పోచన్నపేట అలాగే యాదాద్రి భువనగిరి జిల్లా చెందిన బండ్ల గూడెం శ్రీనివాసపురం తో పాటు కొలనుపాక తదితర గ్రామాలకు జనగామ పట్టణానికి కనెక్టివిటీ ఉన్న రోడ్డును బాణాపురం వద్ద డమ్మీ చేయడం ద్వారా ప్రజల రాకపోకలకు వాహనాల రాకపోకలకు చుట్టూ తిరిగి రావడం వల్ల అనేక ఇబ్బందులు ఏర్పడతాయని ముఖ్యంగా పేదల నివసించే కాలనీల ప్రజలకు సర్వీసు రోడ్డు చుట్టూ తిరిగి రావడం వల్ల మహిళలకు యువతులకు భద్రతాపరమైన సమస్యలు ఏర్పడతాయని లేదా హైవేను క్రాస్ చేసే సందర్భంలో ప్రమాదాలు జరిగి ప్రజల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని అందుకోసం ప్రజల సౌకర్యార్థం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలతో నేషనల్ హైవే ఇంజనీరింగ్ అధికారులు స్పందించి అండర్ పాస్ రోడ్డు ను ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈర్రి అహల్య జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి సుంచు విజేందర్ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ సిపిఐ పట్టణ కార్యదర్శి చొప్పరి సోమయ్య, ఆది సాయన్న, పొత్క నూరి కనకచారి, ఆడే రమేష్, చీర శీను తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపి ముక్కలు చేసిన భర్త గురుమూర్తిని కఠినంగా శిక్షించాలి

**- ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య డిమాండ్**



తొలిఅడుగు, జనగామ, జనవరి 23 జనగామ: అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జనగామ జిల్లా ముఖ్య నాయకురాలు సౌందర్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య పాల్గొని మాట్లాడారు రంగారెడ్డి జిల్లాలో వెంకట మాధవి మహిళను భర్త గురుమూర్తి అతి కిరాతకంగా చంపి శరీర భాగాలను ముక్కలు చేసి కుక్కర్లో వేసి ఉడికించడం వాటిని చెరువులో పడేయడం అత్యంత క్రూరమైన హేయమైన చర్యగా జ్ఞానం లేని మృగాలు కూడా చేయవని మృగాలతో కూడా ఈ క్రూరుడ్ని పోల్చడం కూడా సరి అయినది కాదన్నారు ఇది ఒక మాజీ సైనికుడు చేయడం దుర్మార్గమన్నారు సైనికుడు దేశ భద్రత కోసం పనిచేసిన సైనికుడు భార్యను ముక్కలు చేసి చంపడం సైనికులకు మచ్చ తెచ్చాడన్నారు ఇలాంటి క్రూర మృగాన్ని వెంటనే అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని డిమాండ్ చేశారు ప్రతినిత్యం మహిళలపై జరుగుతున్న హింసను హత్యలు అత్యాచారాల్ని ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వల్లనే అనునిత్యం మహిళలపై హింసలు పెరుగుతున్నాయని మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు ఘటనలు జరిగినప్పుడు మాత్రమే హడావుడి చేసి చేతులు దులుపుకుంటుందన్నారు దోషులకు వెంటనే శిక్షలు పడకపోవడం ఏళ్ల తరబడి కేసులు నడవడం వల్లనే దోషులు రాజకీయ నాయకులు అండతో తప్పించుకుంటున్నారన్నారు ఇప్పటికైనా వెంటనే గురుమూర్తి మృగాన్ని చట్టపరంగా శిక్ష విధించాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఎం భవాని సౌందర్య, దాసగాని సుమ, రమాదేవి కొండ వరలక్ష్మి సిహెచ్ శ్రీలత బి. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 30,31న కాటమయ్య గుట్టపై శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ :

తొలిఅడుగు, అమనగల్, జనవరి 23 : అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటామయ్య గుట్ట పై ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట జరగనుంది. ఆహ్వాన పత్రికను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు శ్రీ తల్లోజు ఆచారి మరియు రాష్ట్ర బిజెపి నాయకులు ప్రసాద్ కు కంఠమహేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు అవ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆచారి మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 350 సంవత్సరాల క్రితమే దళిత, బడుగు, బలహీన వర్గాలను ఐక్యం చేసి గోల్కొండ కోటను జయించిన గొప్ప యోధుడని ఆయన అన్నారు , ఆయన స్ఫూర్తితో నేడు దళిత , బహుజనులు, బడుగు బలహీనవర్గాలు అంతా ఏకమై రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు ఇటువంటి బహుజన వీరుని విగ్రహాన్ని నాలుగు మండలాల కూడలి ఆమనగల్లు మున్సిపాలిటీ కేంద్రం లోని కాటమయ్య గుట్టపై ఆవిష్కరించడం దళిత,బడుగు బలహీన వర్గాలకు మరియు తాలూకాలోని గౌడ సోదరుల%శీ%దరికీ గర్వకారణం అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాలూకా గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, కంఠమేశ్వర దేవాలయ చైర్మన్ చుక్కల్లాజి గౌడ్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు పల్లి నారాయణ గౌడ్ దూసకంటి యాదయ్య గౌడ్ , దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి గంగా రవీందర్ గౌడ్ , ఆమనగల్ మున్సిపాలిటీగౌడ సంఘం అధ్యక్షులు గజ్జ వెంకటయ్య గౌడ్ , గౌరవాధ్యక్షురాలు గజ్జ యాదమ్మ, దేవాలయ కమిటీ ఆర్థిక కార్యదర్శి గజ్జ పెద్ద బాలకృష్ణ గౌడ్, ఆమనగల్లు మండల గౌడ సం సంఘం అధ్యక్షులు చుక్క నిరంజన్ గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ గౌడ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి గోదా సతీష్ గౌడ్ గజ నరసింహ గౌడ్ గజ్జ కేశవులుగౌడ్,గజ్జ నిరంజన్, గజ్జ కుమార్ గౌడ్,గజ్జ అల్లాజి,పల్లె శ్రీధర్,గజ్జ శంకరయ్య, పాపన్న గౌడ్ యువజన సంఘం గౌరవాధ్యక్షులు గుండ్రాతి కుమార్ గౌడ్, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెసోళ్ల స్వార్థం కోసం అమాయక ప్రజలను మభ్యపెట్టాలని చూస్తే సహించం:

– " ఆమనగల్ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా "పత్య నాయక్

– మళ్లీ కేసీఆరే రావాలి అంటూ వేడుకుంటున్న తెలంగాణ ప్రజలు :



తొలిఅడుగు, అమనగల్, జనవరి 23 : అమనగల్ మున్సిపాలిటీలో విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంత్సరం గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు పరిపాలిస్తున్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చాలేక పోతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తుంది. రుణమాఫీ, రైతుబంధు, ఆరు గ్యారెంటీల గురించి గ్రామసభల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకుకాంగ్రెస్ ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు...? ప్రజలు అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము కాంగ్రెస్ నాయకుల దగ్గర ఉందా? అంటూ గురువారం కల్వకుర్తి నియోజకవర్గం ఆమనగల్లు మున్సిపాలిటీలో బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు డా" పత్య నాయక్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలోఎంగలి రఘు, మాజీ వార్డు నెంబర్ సాయిలు,మున్సిపాలిటీ యూత్ వింగ్ అధ్యక్షులు దేరంగుల వెంకటేష్, వైస్ ప్రసిడెంట్ పూసల భాస్కర్, మున్సిపాలిటీ కార్యదర్శి వడ్డెమోని శివకుమార్, ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ లండం యాదయ్య,సైదులు,నాగిళ్ళ జగన్, వరికుప్పల గణేష్,జంతుక యాదయ్య,శ్రీరాములు, మహేష్ నేత, శివ, గణేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## చింతలపూడిలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

– ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం జనవరి 23 : ఆంధ్రప్రదేశ్ విద్యా శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా చింతలపూడి పట్టణంలోని లోకేష్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా గుడిలో నారా లోకేష్ పేరు మీద ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు. అనంతరం నందమూరి తారక రామారావు విగ్రహం దగ్గర కూటమి నాయకులతో కలిసి కేక్ కటింగ్ చేసి లోకేష్ బాబుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గురువారం లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో స్పోర్ట్స్ డే



తొలిఅడుగు, సిద్దిపేట జిల్లా నంగునూరు, జనవరి 23 : స్పోర్ట్స్ డే ను పురస్కరించుకుని స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ( %ు=ూమీూా% ) అధ్యక్షులు %చీ%.నరేష్ గారు మాజీ అధ్యక్షులు మోహన్ కుమార్ గారు , పాల్గొని జెండా ఆవిష్కరణ చేసారు ట్రస్మా జనరల్ సెక్రెటరీ సుజాత గారు, ట్రెజర్ చైతన్య గారు, రాజేందర్ రెడ్డి గారు, ప్రిన్సిపాల్ వర్గీస్ , డైరెక్టర్ పబ్బోజు సత్యనారాయణ, గారు టోజిన్ గారి తో కలిసి ఒలింపిక్ ల్యాంప్ వెలిగించి స్పోర్ట్స్ ను ప్రారంభించారు. మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడలు విద్యార్థుల మానసిక ఎదుగుదలకు, ఆరోగ్యానికి ,చదువుకు , మనోల్లాసానికి. ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు అన్నిటిలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



తొలిఅడుగు, ధర్మపురి, జనవరి23 : ప్రజాపాలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు,కొత్త రేషన్ కార్డులు,రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలు కోసం అభ్యంతరాలు మరియు దరఖాస్తుల స్వీకరణ కొరకు గురువారం రోజున ధర్మపురి పట్టణంలోని 13,15 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అధికారులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వ హాయంలో ఏ ఒక్క అధికారి వచ్చి రేషన్ కార్డులను ఇస్తామని,ఇళ్లను ఇస్తామని మిటింగ్ పెట్టి ఒక్క దరఖాస్తు తీసుకోలేదని, సిఎం రేవంత్ రెడ్డి గారు మార్పు కోరుకోనీ అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందివ్వాలని గ్రామ గ్రామాన గ్రామ సభలు నిర్వహించడం జరుగుతుందని,అర్హులైన వారికి సంక్షేమ ఫలాలను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని,నిన్నటీ రోజున ఉత్తం కుమార్ రెడ్డి గారు జైన గ్రామానికి వచ్చినప్పుడు కూడా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన పేదవారికి ఇవ్వాలని కోరడం జరిగిందనీ,ఇప్పుడు ప్రకటించింది ఫైనల్ లిస్ట్ కాదనీ,లిస్టులో పేరు రానీ వారు ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని,మరల గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకోవాలని,మున్సిపల్ కార్యాలయంలో కూడా దీని కొరకు ఒక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందనీ,అక్కడ కూడా దరఖాస్తులు చేసుకోవచ్చని,ఎన్నికల కోసం చేపట్టే గ్రామ సభలు కాదని,కేవలం ప్రజల కోసం ఏర్పాటు చేసిన సభలు మాత్రమే అని,నా నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల విషయంలో రేషన్ కార్డుల జారీ విషయంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ గారికి చెప్పడం జరిగిందని,గత పాలకుల నిర్వాకం వలన తలాపున గోదావరి ఉన్న ధర్మపురి ప్రాంత ప్రజానికానికి నీటి విషయంలో శాశ్వత పరిష్కారం చూపలేదని,రోడ్లు,డ్రైనేజీలు విషయంలో కూడా ఇటీవలె గ్రాంట్ కింద నిధులను కేటాయించడం జరిగిందనీ వాటికి కూడా శంకుస్థాపనలు చేయడం జరిగిందని,గోదావరిలో మురుగు నీరు కలవకుండా ఒక సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు కూడా సిఎం గారి దృష్టికి తీసుకెళ్లడం%ఎ% జరిగిందని,ధర్మపురి లో ఒక రెవెన్యూ డివిజన్,బస్ డిపో, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని,ధర్మపురి ప్రజల అభివృదికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్,వైఎస్ చైర్మన్, కౌన్సిలర్,అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 38వ జాతీయ పోటీలకు టెక్నికల్ అఫిషియల్ గా ప్రముఖ యోగా గురువు తోట సతీష్ నియామకం - అభినందించిన సోనీ బాల దేవి

తొలిఅడుగు, సిద్దిపేట జిల్లా, జనవరి 23 : ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న 38వ జాతీయ క్రీడలు ఉత్తారా కండ్ రాష్ట్రము నందు జరగనున్నాయి. ఇందులో భాగంగా యోగాసన పోటీలు జనవరి 31 నుండి ఫిబ్రవరి 4వరకు ముల్టిపర్పస్ స్టేడియం, అల్మోర పట్టణమందు జరగనున్నాయి. ఈ పోటీలకు టెక్నికల్ అఫిషియల్ గా ప్రముఖ యోగా గురువు తోట సతీష్ స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, నారాయణరావుపేట్ గారు ఎంపికైనారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ అతారిటీ ఆఫ్ తెలంగాణ వైస్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ గారైన సోనీ బాల దేవి గారు %ాదీ% స్టేడియం నందు అభినందనలు తెలిపారు. గతంలో కూడా అనేక ప్రతిష్టాత్మక పోటీలకు టెక్నికల్ అఫీషియల్ గా పనిచేశారు జాతీయ బెస్ట్ టెక్నికల్ అఫీషియల్ అవార్డు కూడా పొందడం జరిగింది.

జాతీయక్రీడల్లో యోగాసనాల పోటీలకు టెక్నికల్ అఫిషియల్ గా ఎంపికైనందుకు తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, సిద్దిపేట జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి సౌందర్య , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణరావుపేట ప్రధానోపాధ్యాయులు నాగరాజు, సిద్దిపేట జిల్లా యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి హరికిషన్, గారు అభినందనలు తెలిపారు.



# సంపాదకీయం

ప్రజాస్వామ్యానికి రాజ్యాంగమే కరదీపిక

భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ అమలు దినమైన. జనవరి 26 రోజును గణతంత్ర దినంగా జరుపు కుంటారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన (ముసాయిదా) డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, న్యాయ కోవిదులు అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్దం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్ధార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. భారత రాజ్యంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది. రాజ్యాంగం భారత ప్రభుత్వ వ్యవస్థ, రాష్ట్రాలు, రాష్ట్రాల నిర్మాణం, కేంద్ర రాష్ట్ర సంబంధాలు, కేంద్ర రాష్ట్రాల విధులు, అధికారాలు, స్థానిక సంస్థలు, ఎన్నికలు మొదలైన విషయాలను నిర్వచించింది. ప్రధానంగా ప్రజలందరికీ స్వేచ్ఛ, పార్ల మెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థ, బలమైన కేంద్రంతో కూడిన సమాఖ్య వ్యవస్థ, ప్రాథమిక విధులు, ప్రాథమిక హక్కులు, ఆదేశ సూత్రాలు, ద్వి సభా విధానం, భాషలు, వెనక బడిన సామాజిక వర్గాల సంబంధిత అంశాలన్నీ చేర్చబడినాయి. 1936 భారత ప్రభుత్వ చట్టం ప్రకరణలు , 16 షెడ్యూళ్ళు, 14 విభాగాలు ఉండగా, దానిని రద్దు పరుస్తూ, 315 నిబంధనలు , 8పెద్యూళళ్ళు భారత రాజ్యాంగ రూపకల్పనా సమయంలో ఉండగా, ప్రస్తుతం 12 ఉన్నాయి. 1951లో మొదటి రాజ్యాంగ సవరణ ద్వారా 9వ షెడ్యూల్ ను చేర్చగా , 1985లో 52 వ రాజ్యాంగ సవరణ ద్వారా రాజీవ్ గాంధీ ప్రధాని కాలంలో 10వ షెడ్యూల్, తర్వాత 1992 సంవత్సరంలో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా 11 మరియు 12 వ షెడ్యూల్స్ ను చేర్చడం జరిగింది. భారత దేశ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజు జరుపుకునే సంప్రదాయాచరణ అమలవుతున్నది. 1935 భారత ప్రభుత్వ చట్టానికి బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని "భారత దేశ గణతంత్ర దినం"అంటారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగం ఆమోదం పొంది, 1950 జనవరి 26న దీనిని ప్రజాతంత్ర పాలన పద్దతి ' న అమల్లోకి తేవాలని నిర్ణయించారు. జనవరి 26 ను ,"స్వతంత్ర దినం"గా వ్యవహరించగా, దేశ స్వాతంత్ర్య దినం బ్రిటిషర్లు నిర్ణయించినది కావడం వల్ల, నెహ్రూ తదితర జాతీయోద్యమ అగ్రనేతలు జనవరి 26 ను దేశ గణతంత్ర దినంగా చేశారు. రాజ్యాంగ మౌలిక లక్ష్యం... సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని అందరరికీ అంచించడం. ఈ లక్ష్యము ప్రజల హక్కులకు రూపాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్య సంప్రదాయాలను పరిరక్షించేందుకు స్వతంత్ర ప్రతిపత్తి గల, సమర్ధ వంతమైన న్యాయాన్ని ఇవ్వగల వ్యవస్థ రూప కల్పనే రాజ్యాంగం. రాజ్యాంగ అమలు ద్వారా పౌర హక్కుల అవగాహనను వివిధ దశల్లో విస్తృత పరిచారు. ప్రాథమిక హక్కులకు పెద్దపీట వేశారు. ప్రభుత్వాలు చట్టాలు ప్రజా వ్యతిరేకముగా ఉన్నా రాజ్యాంగాన్ని అతిక్రమించేవిగా ఉన్నా అవి చెల్లవని చెప్పే అధికారము రాజ్యాంగ ధర్మాసనాలకు ఉన్నది .. సుప్రీం కోర్టు ఇచ్చే తీర్పులకు కూడా చట్ట హెూదా ఉంటుంది. ఒక్క అమాయకుడికి కూడా అన్యాయము జరగ కూడదన్న సూత్రము న్యాయ వ్యవస్థకు పునాది.

# ప్రత్యేక అధికారులకు తప్పని నిరసన సెగలు.

**- గ్రామసభలో బిక్కుబిక్కుమంటున్న అధికార యంత్రాంగం**






తొలి అడుగు, టేక్మాల్, జనవరి 23 : మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలోని వేల్పుగొండ గ్రామంలో ఇందిరమ్మ ఇంటి సర్వేను పంచాయతీ కార్యదర్శి చేయాల్సి ఉండగా అతని స్థానంలో ప్రైవేటు వ్యక్తులతో సర్వేను నిర్వహించారని గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం వేల్పుగొండలో ప్రజాపాలన గ్రామసభ ను ఉదయం 9:30 గంటలకు నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామానికి నూతనంగా కొత్తగా రేషన్ కార్డులు 11, ఇందిరమ్మ ఇండ్లు 280గా, రేషన్ కార్డు కలిగి ఉండి పేర్లు ఎంట్రీ చేసుకున్నవారు 61 మంది గా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 19 మందిగా అర్హులను గ్రామసభలో గుర్తించారు. ఎవరైనా ఈ పథకాలకు అర్హులైనచో దరఖాస్తు చేసుకోవాలని చెప్పడం జరిగింది. గ్రామంలో కొంతమంది నాయకులు ఏకపక్షంతో వాళ్లకు అనుకూలంగా చెందిన వ్యక్తుల పేర్లను మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో పేర్లు నమోదు చేయించారని డిపిఓ యాదయ్యకు గ్రామ ప్రజలకు చెప్పడం జరిగింది. డిపిఓ యాదయ్య స్పెషల్ ఆఫీసర్ గోపాల్ గ్రామసభ జరుగుతుండగా మధ్యలోనే వెళ్లిపోవడం జరిగింది. గ్రామసభ ఉదయం 9:30 గంటలకు మొదలై మధ్యాహ్నం సుమారు 3 గంటల వరకు అభ్యర్థుల స్వీకరణ తీసుకోవడం జరుగుతుంది గ్రామసభ తూతు మంత్రంగా జరిగిందని, కనీస వసతులు కల్పించలేదని, సభకు వచ్చే ప్రజలు గ్రామసభ పూర్తిగా ముగిసేంతవరకు నిల్చునే ఉన్నామని,ఎందుకు సౌకర్యాలను కల్పించలేదని అక్కడున్న అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఇండ్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల ప్రాధాన్యత ఇచ్చి పార్టీలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులకు పలు పథకాలను మంజూరు చేయాలని అధికారులను కోరారు. రాజకీయ కోణంలోని ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారులను ఎంపిక చేశారని గ్రామస్తులు గ్రామ సభలో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అనంతరం ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ వర్తింపచేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచా%ఎ%యతీ కార్యదర్శి రాఘవేందర్ , స్పెషల్ ఆఫీసర్ గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రకాష్, ఈసీ బాలరాజ్,అంగన్వాడి టీచర్లు సంగమణి,కవిత,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వర్టు నిర్మాణం 11 లక్షల రూపాయలు గ్రౌండ్ కు శంకుస్థాపన



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 23 : జంగారెడ్డిగూడెం పట్టణంలో తొమ్మిదో వార్డు పర్రెడ్డిగూడెం స్కూలు సమీపములో సుమారు 11 లక్షల రూపాయలు గ్రౌండ్ కు మున్సిపల్ చైర్ పర్సన్ బత్తిన నాగలక్ష్మి శంకుస్థాపన చేసి 18వ వార్డులో పోర్టు పోల్స్ వర్క్ ను పరిశీలించారు.

జంగారెడ్డిగూడెం మున్సిపల్ కమిషనర్ రమణ కౌన్సిలర్ సంకు సురేష్ చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ... గతంలో సాంక్షన్ అయిన వర్క్ లన్ని పూర్తి చేస్తున్నామని మరింత పట్టణ అభివృద్ధి చేయడానికి మేము సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుత రామయ్య , అచ్చిరాజు, నాయకులు బత్తిని చిన్న, చెప్పాడా వెంకన్న, కంచర్ల విష్ణు, ప్రకాష్, తమ్మిశెట్టి సాయినాథ్, కాటం అనిల్ పాల్గొన్నారు.

# ఘనంగా నారా లోకేష్ పుట్టిన రోజువేడుకలు




తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 23 : జంగారెడ్డిగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, విద్యాశాఖ మరియు ఐటీ శాఖ మాత్యులు, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. లోకేష్ ప్రభుత్వంలో తీసుకుంటున్నటువంటి నిర్ణయాలు పెట్టుబడులను ఆకర్షించడానికి ఆయన కృషిని మరువలేమని నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. తర్వాత కేక్ కటింగ్ చేసి నారా లోకేష్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి తూటి కుంట రాము, నంబూరి రామచంద్రరాజు, పరిమి సత్తిపండు, పెనుమర్తి రాంకుమార్, మహంకాళి రాంబాబు, బొబ్బరి రాజ్ పాల్, గొల్లపూడి శ్రీదేవి, తాని గడప సుమలత మరియు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించిన మంత్రి నిమ్మల నాయుడు

తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 23 : ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని సందర్శించారు. ప్రాజెక్టు క్యాంప్ కార్యాలయం నుండి పోలవరం వ్యూ ప్రాంత పరిశీలించిన మంత్రి నెమలి నాయుడు, అధికారుల నుండి వివరాలను అడిగి తెలుసుకున్న మంత్రి కొత్తగా నిర్మిస్తున్న డయాఫ్రం వాలు వద్ద యంత్రాల పనితీరు పరిశీలించిన మంత్రి నిర్మల నాయుడు, దయాప్రాయం వాళ్ళ నిర్మాణానికి మట్టిని తవ్వుతున్న ట్రెన్స్ కట్టర్లు పరిశీలించారు. పనులపై ప్రాజెక్టు సీఈ నరసింహమూర్తి నుండి వివరాలు అడిగి తెలుసుకున్న మంత్రి నిర్మల నాయుడు, అనుకున్న లక్ష్యానికి ముందుగానే డయాగ్రామ్ వాల్ నిర్మాణం పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు.



# రియాల్టీలో మందగమనం..!



తొలి అడుగు,: దేశ వ్యాప్తంగా రియాల్టీ మందగమనంలో ఉంది. గతేడాది 2024లో దేశంలోని తొమ్మిది ప్రధాన నగరాల్లో నివాస అమ్మకాలు 9 శాతం పడిపోయి 4.71 లక్షల యూనిట్లకు పరిమితమయ్యాయని ప్రాప్‌ఈక్విటీ ఓ రిపోర్ట్‌లో తెలిపింది. బెంగళూరు, చెన్నరు, హైదరాబాద్, కోల్‌కతా, ఢిల్లీ-ఎన్‌సిఆర్, ముంబయి, నవీ ముంబయి, పూణె, థానే నగరాల్లో 2023లో ఏకంగా 5.14 లక్షల యూనిట్ల అమ్మకాలు జరిగాయి. దీంతో పోల్చితే గతేడాది విక్రయాలు తగ్గాయి. నూతన నివాస అమ్మకాలు 15 శాతం క్షీణించి 4.11 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయి. సాధారణ ఎన్నికల వల్ల అమ్మకాల్లో స్తబ్దత చోటు చేసుకుందని ప్రాప్‌ఈక్విటీ సిఇఒ సమిర్ జసుజా పేర్కొన్నారు. గతేడాది హైదరాబాద్‌లో నివాస అమ్మకాలు 25 తగ్గి 61,722 యూనిట్లకు పరిమితమయ్యాయి. ఇంతక్రితం 2023లో 82,350 యూనిట్ల అమ్మకాలు జరిగాయి. కోల్‌కత్తాలో విక్రయాలు 1 శాతం, పూణెలో 13 శాతం, థానేలో 5 శాతం, చెన్నరులో 11 శాతం చొప్పున తగ్గాయి. ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో మాత్రం 5 శాతం విక్రయాలు పెరిగి 49,932 యూనిట్లుగా నమోదయ్యాయి.

# బాలికల హక్కులు కాపాడడం అందరి బాధ్యత

**- ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి**



తొలి అడుగు, జంగారెడ్డిగూడెం, జనవరి 23 : జనవరి 24 జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రో చైల్డ్ గ్రూప్ మరియు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫారం ఫర్ చైల్డ్ రైట్స్ ఆధ్వర్యంలో రూపొందించిన గోడ పత్రికల పోస్టర్లను, ఈరోజు 23 1 2025 మధ్యాహ్నం ఒంటిగంటకు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ పి ధాత్రి రెడ్డి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యతని బాలికల బంగారు భవిష్యత్తు కోసం వారి భద్రత ఆరోగ్యం విద్యపై అందరూ బాధ్యత తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఫోరమ్ ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి నేతల రమేష్ బాబు కోశాధికారి జాగర్లమూడి శివ, జిల్లా కోఆర్డినేటర్ ఎస్ రవి బాబు, న్యాయవాది చెక్క భీమేశ్వర్, ఆపిల్ సంస్థ ప్రతినిధి, ఆనంద్ భీమరాజు, బయ్య వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ కేంద్రంపై మరింత దృష్టి

తొలి అడుగు, : గ్లోబల్ డిజిటల్ కన్సల్టింగ్ సంస్థ ఓమ్నికామ్స్‌కు చెందిన క్రెడెర భారత్‌లో తనకు ఆరు సెంటర్లు ఉన్నట్లు తెలిపింది. బుధవారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో క్రెడెర సీఈఓ కెవిన్ మెక్‌డొనాల్డ్స్, ఇండియా సీఈఓ గౌరవ్ మథూర్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో తమకు హైదరాబాద్, కోల్‌కత్తా, బెంగళూరు, చెన్నయ్, భువనేశ్వర్, గూర్‌గావ్‌లో జిసిసి కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. జమ్మూ కాశ్మీర్‌లోనూ ఓ శాటిలైట్ సెంటర్‌ను నడుపుతున్నామన్నారు. కాగా.. అమెరికా బయట హైదరాబాద్‌లో 80వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అతిపెద్ద జీసీసీ సెంటర్‌ను కలిగి ఉన్నామన్నారు. ఇందులో 1000 మంది పైగా ఉద్యోగులు పని చేస్తున్నారని తెలిపారు. ఈ సెంటర్‌పై మరింత దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. భవిష్యత్తులో మరింత మంది ఉద్యోగులను తీసుకోనున్నామని చెప్పారు. 21 దేశాల్లో తాము కార్యకలాపాలను కలిగి ఉన్నామని.. 3,000 పైగా ఉద్యోగులు ఉండగా.. ఇందులో 1300 మంది ఇండియాలో పని చేస్తున్నారని చెప్పారు. ఇక్కడి అన్ని సెంటర్లు విదేశాల్లోని తమ క్లయింట్లకు సర్వీసును అందిస్తున్నాయన్నారు. తమ సంస్థల్లో ఫ్రెషర్స్ టెకీలకు కనీస వార్షిక వేతనం రూ.5 లక్షల నుంచి ఇస్తున్నామన్నారు.

# హెచ్‌యూఎల్ లాభం రూ.2989 కోట్లు

తొలి అడుగు, : హిందుస్తాన్ యునీలీవర్ కంపెనీ డిసెంబరు 31వ తేదీతో ముగిసిన మూడో త్రైమాసికంలో 19.18 శాతం వృద్ధితో రూ.2989 కోట్ల కన్సాలిడేటెడ్ లాభం ఆర్జించింది. ప్యూరిట్ వ్యాపార విభాగం విక్రయం లాభాల వృద్ధికి దోహదపడిందని కంపెనీ వెల్లడించింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.2508 కోట్ల లాభం ఆర్జించింది. ఇదే కాలంలో కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.15,781 కోట్ల నుంచి రూ.16,050 కోట్లకు పెరిగింది. త్రైమాసికంలో మొత్తం వ్యయాలు రూ.12,576 కోట్లుగా నమోదయ్యాయి. అప్‌రైజింగ్ సైన్స్ కొనుగోలు: ప్రీమియం బ్యూటీ బ్రాండ్ మినిమలిస్ట్ యాజమాన్య సంస్థ అప్‌రైజిం గ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో 90.5 శాతం వాటాలు కొనుగోలు చేయనున్నట్టు కంపెనీ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ రోహిత్ జావా తెలిపారు. రూ.2,955 కోట్ల అంచనా విలువతో రూ.2,670 కోట్ల నగదు చెల్లింపు ప్రాతిపదికన కంపెనీని కొనుగోలు చేస్తున్నట్టు ఆయన చెప్పారు. ఇందుకోసం ఆ సంస్థతో ఒప్పందం కుదుర్చుకున్నట్టు చెప్పారు. మరో రెండు సంవత్సరాల కాలంలో మిగతా వాటాలు కూడా కొనుగోలు చేస్తామన్నారు. కాగా ఐస్‌క్రీమ్ వ్యాపారం క్వాలిటీ వాల్స్ (ఇండియా) లిమిటెడ్ డీ మెర్జర్‌కు డైరెక్టర్ల బోర్డు అనుమతించిందని ఆయన తెలిపారు.

# సిసిఐ నిషేధంపై స్టే విధించిన లా ట్రిబ్యునల్

తొలి అడుగు, : వాట్సప్ -మెటా డేటా షేరింగ్ పద్ధతులపై కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) విధించిన ఐదేళ్ల నిషేధంపై నేషనల్ కంపెనీ లా అప్పీలేట్ ట్రిబ్యునల్ (ఎన్‌సిఎల్‌ఎటి) గురువారం స్టే విధించింది. ఈ నిషేధం దేశంలో వాట్సప్ వ్యాపార నమూనాకు విఘాతం కలిగిస్తుందని జస్టిస్ అశోక్‌భూషణ్ నేతృత్వంలోని ఎన్‌సిఎల్‌ఎటి ధర్మాసనం పేర్కొంది. వాట్సప్ భారత్‌లో దాదాపు 500మిలియన్లకు పైగా నెలవారీ యాక్టివ్ వినియోగదారులను కలిగి వుంది. అలాగే సిసిఐ విధించిన రూ.213 కోట్ల పెనాల్టీలో 50 శాతాన్ని రెండువారాల్లోగా చెల్లించాలని ఎన్‌సిఎల్‌ఎటి మెటాను ఆదేశించింది. అయితే మెటా ఇప్పటికే జరిమానాలో 25 శాతాన్ని చెల్లించింది. సిసిఐ ఆదేశాలపై స్టే విధించాలని కోరుతూ మెటా, వాట్సప్, మాతృసంస్థ మెటాలు గతవారం నేషనల్ లా ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాయి. ఈ అభ్యర్థనపై విచారణ చేపట్టిన ఎన్‌సిఎల్‌ఎటి తీర్పుని రిజర్వ్ చేసింది.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# మనసులో మాట చెప్పిన జాన్వీ



తొలిఅడుగు, సినిమా బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ ప్రస్తుతం తెలుగులో సినిమాలు చేస్తూ బిజీగా మారుతుంది. ఇటీవలే దేవర సినిమాతో భారీ విజయాన్ని అందుకుంది. ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమాకు కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాతో మంచి విజయాన్ని అందుకుంది ఈ చిన్నది. అలాగే ఇప్పుడు రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న సినిమాలోనూ జాన్వీ కపూర్ హీరోయిన్ గా చేస్తుంది. బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే మొదలవ్వనుంది. అటు బాలీవుడ్ లో ఇటు టాలీవుడ్ లో సినిమాలు చేస్తూ బిజీగా ఉంది జాన్వీ. తాజాగా జాన్వీ చేసిన కామెంట్స్ ఇప్పుడు ఇండస్ట్రీలో తెగ వైరల్ అవుతున్నాయి. పెళ్లి చేసుకోని సెటిల్ అవ్వాలనుకుంటున్నట్టు తెలిపింది జాన్వీ.జాన్వీ కపూర్‌కి తిరుపతి అంటే ప్రత్యేక అభిమానం ఉన్న విషయం తెలిసిందే. ఈ విషయాన్నిఆమె ఎప్పటికప్పుడు వెల్లడిస్తూనే ఉన్నారు. ఇప్పటికే తిరుపతికి పలుసార్లు వచ్చింది ఈ ముద్దుగుమ్మ. అంతేకాదు తిరుపతిలో పెళ్లి చేసుకోవాలని ఉందని తన కోరికను కూడా తెలిపింది ఈ బ్యూటీ. తాజాగా జాన్వీ మాట్లాడుతూ.. తిరుపతిలోనే సెటిల్ అవ్వాలని ఉందని తెలిపింది. పెళ్లి తర్వాత నటనకు స్వస్తి చెప్పాలనే ఆలోచనలో కూడా ఉన్న అని చెప్పుకొచ్చింది జాన్వీ. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. తాజాగా కరణ్ జోహార్ షోలో జాన్వీ మాట్లాడుతూ.. 'పెళ్లి చేసుకుని తిరుమలలో భర్తతో సెటిల్ అవ్వాలి. ముగ్గురు పిల్లతో హాయిగా గడపాలి, ప్రతిరోజూ అరటి ఆకులో అన్నం తినాలి, గోవిందా గోవిందా అని స్మరించుకోవాలి. అలాగే మణిరత్నం సినిమాల సంగీతం వింటూ కూర్చోవాలి' అని జాన్వీ కపూర్ తెలిపింది.

# తమన్ ఎమోషనల్ కామెంట్స్



తొలిఅడుగు, సినిమా


బాలకృష్ణ హీరోగా నటించిన డాకు మహారాజ్ సినిమా ఘనవిజయం సాధించిన విషయం తెలిసిందే. బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రగ్యాజైస్వాల్, శ్రద్దా శ్రీనాద్ హీరోయిన్స్ గా నటించారు. అలాగే ఈ సినిమాలో యాక్షన్ సీన్స్ హైలెట్ అనే చెప్పాలి. అలాగే ఈ సినిమాకు తమన్ అందించిన సంగీతం సినిమా విజయంలో కీ రోల్ ప్లే చేసింది. ఈ సినిమా విజయం సాధించడంతో తాజాగా సక్సెస్ ఈవెంట్ ను ఏర్పాటు చేశారు. ఈ ఈవెంట్ లో తమన్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు.సంగీత దర్శకుడు థమన్ మాట్లాడుతూ, "బాలకృష్ణ గారి సినిమాకి సంగీతం చేయడం అనేది నాకు టెన్త్ ఎగ్జామ్ లా ఉంటుంది. ప్రతి సినిమాకి ఇంకా గొప్ప సంగీతం అందించాలనే కసితో పనిచేస్తున్నాను. బాలకృష్ణ గారిని చూస్తేనే ఎనర్జీ వచ్చేస్తుంది. ఆ ఉత్సాహంతోనే సంగీతం చేస్తున్నాను. బాలకృష్ణ గారు నాకు తండ్రి లాంటి వారు. నన్నెప్పుడు ఆశీర్వదిస్తూ ఉంటారు. దర్శకుడు బాబీ గారికి సంగీతం మీద మంచి పట్టు ఉంది. ఆయన విజిల్ చేస్తూ పాటను హమ్ చేశారంటే అది హిట్టే. భైరవద్వీపం మా కుటుంబాన్ని ఆదుకున్న సినిమా అని చెప్పారు తమన్. డ్రమ్స్ వాయిస్తూ రోజుకి 30 రూపాయలు తీసుకుంటూ బాలకృష్ణ గారి సినిమాతోనే నా సినీ ప్రయాణం మొదలైంది. అలాంటి నేను ఇప్పుడు బాలకృష్ణ గారి సినిమాలకు సంగీతం అందించడం అదృష్టంగా భావిస్తున్నాను. దర్శకుడు బాబీ ఎంతో కష్టపడ్డారు. ప్రతి సన్నివేశాన్ని ఇంకా గొప్పగా చేయడానికి ప్రయత్నించారు.

# సరికొత్త యాక్షన్ థ్రిల్లర్



తొలిఅడుగు, సినిమా విక్రమ్ నటిస్తున్న యాక్షన్-ప్యాక్డ్ చిత్రం 'వీర ధీర సూరన్ పార్ట్ 2ః. స్.యు.అరుణ్ కుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో విక్రమ్, ఎస్.జె.సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం సమకూర్చిన ఈ చిత్రానికి తేని ఈశ్వర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. జి.కె.ప్రసన్న ఎడిటింగ్ వర్క్ పర్యవేక్షిస్తుండగా, సి.ఎస్. బాలచందర్ ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హెచ్ఆర్ పిక్చర్స్ రియా శిబు నిర్మిస్తున్నారు.'ఇదొక సరికొత్త యాక్షన్ థ్రిల్లర్. ఈ సినిమా ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుందని కచ్చితంగా చెప్పగలం. సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సినిమా గ్లింప్స్, టీజర్, ఫస్ట్ సింగిల్ విడుదలైనప్పటి నుండి సినిమాపై అంచనాలు మరింత పెరుగుతున్నాయి. ఇవన్నీ మిలియన్ల వ్యూస్ మైలురాయిని చేరుకున్నాయి. ఈ చిత్రాన్ని మార్చి 27న తమిళం, తెలుగు, హిందీ భాషలలో ఒకేసారి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేస్తున్నాం. తెలుగులో ఎన్వీఆర్ సినిమాస్ ద్వారా ఈ సినిమా గ్రాండ్‌గా రిలీజ్ కానుంది' అని మేకర్స్ తెలిపారు.

# సైలెంట్‌గా హిట్‌లు కొట్టేస్తున్న భామ!



తొలిఅడుగు, సినిమా

సినిమా పరిశ్రమలో నేషనల్ క్రష్, ప్రజలకు పరిచమైన యువ నటి రష్మికా మందన్న . ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఒక స్టార్‌గా మారింది. 28 సంవత్సరాల వయస్సులోనే ఈ యువ నటి తన కెరీర్‌లో ఎన్నో బ్లాక్ బస్టర్ చిత్రాలు ఇచ్చి అగ్రస్థానంలో నిలిచింది. 2016లో కిరాక్ పార్టీ సినిమాతో తన కెరీర్ ప్రారంభించిన రష్మిక.. ఆ తర్వాత తెలుగు, తమిళం, హిందీ భాషల్లో చేసిన సినిమాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించింది. రష్మికా మందన్న .. తెలుగు సినిమా పరిశ్రమలో సరిలేరు నీకెవ్వరు, డియర్ కామ్రేడ్, భీష్మ, సీత రామం వంటి సూపర్ హిట్ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే 2021లో పుష్ప: ది రైజ్ సినిమాతో ఆమె కెరీర్‌లో అద్భుతమైన మలుపు వచ్చింది. ఈ చిత్రంలో అల్లు అర్జున్‌తో జోడీగా నటించిన రష్మికా.. తెలుగు సినిమా ప్రేక్షకులను మాయచేసింది. పుష్ప: ది రూల్ చిత్రంతో ఈ ట్రెండ్ ఇంకా కొనసాగుతుంది. ఈ చిత్రం ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా 1800 కోట్ల రూపాయలను కలెక్ట్ చేసి సూపర్ హిట్‌గా నిలిచింది. హిందీ సినిమాల్లో కూడా రష్మికా తన ప్రతిభను చాటుతోంది. 2022లో గుడ్‌బై అనే చిత్రం ద్వారా బాలీవుడ్ లో అడుగుపెట్టిన ఆమె.. 2023లో యానిమల్ సినిమాలో రణబీర్ కపూర్‌తో కలిసి నటించి మరింత గుర్తింపు పొందింది. ఈ నేషనల్ క్రష్ 2025లో మరిన్ని భారీ ప్రాజెక్టులతో అభిమానులను అలరించడానికి సిద్ధమవుతోంది. రష్మికా వ్యక్తిగతంగా కూడా ఎంతో ఆసక్తికరమైన జీవితం గడుపుతోంది. ఇటీవల ఆమె కోస్మోపాలిటన్ పత్రికతో చేసిన సంభాషణలో ఆమె తన జీవితాన్ని "సువర్ణ కాలం"గా అభివర్ణించింది. ఈ కాలంలో ఆమె అనేక విజయాలు సాధించి, తన పని, వ్యక్తిగత జీవితాన్ని సాఫీగా చేసుకుంటోంది. "పుష్ప 2" చిత్రం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన తర్వాత.. రష్మికా 2025లో అనేక కొత్త చిత్రాలతో మరింత విజయాలను అందుకోవాలని ఆమె అభిమానులు కోరుకుంటున్నారు.

# బీసీసీఐకి ఐసీసీ స్ట్రాంగ్ వార్నింగ్

తొలిఅడుగు, ఢిల్లీ : ఫిబ్రవరి 19వ తేదీ నుండి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. అయితే దీనికి సంబంధించి భారత - పాకిస్థాన్ క్రికెట్ బోర్డుల మధ్య తాజాగా రాజుకున్న మరో వివాదం చర్చనీయాంశమైన విషయం విదితమే. టీమిండియా ప్లేయర్స్ జెర్సీల మీద ఆతిథ్య దేశం పేరు ముద్ర వేసే విషయమై బీసీసీఐ-పీసీబీ మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఐసీసీ రూల్స్ ప్రకారం.. ఆటగాళ్ల జెర్సీ పై ఛాంపియన్స్ ట్రోఫీతో పాటు ఆతిథ్య దేశం పేరు కచ్చితంగా ఉండాలి. కానీ పాక్ పేరును ముద్రించడానికి, బీసీసీఐ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తాజాగా.. వివాదస్పదమైన ఈ అంశంలోకి ఐసీసీ జోక్యం చేసుకున్నట్లు తెలుస్తోంది. బీసీసీఐకి ఓ స్ట్రాంగ్ వార్నింగ్ మెసేజ్ పంపించినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ”జెర్సీపై టోర్నమెంట్ లోగో ముద్ర వేయడం ప్రతీ జట్టు యొక్క బాధ్యత. ప్రతి జట్టు ఈ నిబంధనను పాటించాలి. కాబట్టి టీమిండియా జెర్సీపై, ప్లేయర్స్ కిట్ పై ఆతిథ్య దేశం పేరుతో ఛాంపియన్స్ ట్రోఫీ లోగో ఉండాలి. ఒకవేళ టీమిండియా దీనిని పాటించకపోతే స్ట్రిక్ట్ యాక్షన్ తీసుకుంటాం.”




అని ఓ ఐసీసీ అధికారి చెప్పినట్లు ఇంగ్లీష్ మీడియాలో కథనాలు వచ్చాయి. ఇక ఈ జెర్సీ వివాదంపై ఓ బీసీసీఐ అధికారి కూడా స్పందించారు. ఇదేం పెద్ద విషయం కాదని, రాద్దాంతం చేయాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. భారత్ తన మ్యాచ్ లను దుబాయ్ లో ఆడుతోందని, కాబట్టి జెర్సీపై పాకిస్థాన్ పేరు ఉండాల్సిన అవసరం లేదని వెల్లడించారు. ”జెర్సీపై పేరు కచ్చితంగా ఉండాల్సిన అవసరం లేదు. అయినా మేం దుబాయ్‌లో ఆడుతున్నాం. పాకిస్థాన్ లో ఆడట్లేదు. కాబట్టి జెర్సీపై వాళ్ల పేరు ఉండాలనేం లేదు. ఛాంపియన్స్ ట్రోఫీ టూర్ సందర్భంగా ఇతర దేశాల్లో పోడియంపై పాకిస్థాన్ పేరును ప్రదర్శించారు. కానీ ఇండియాలో మాత్రం అలా చేయలేదు. పోడియంపై పాకిస్థాన్ పేరును ప్రదర్శించలేదు. కాబట్టి ఐసీసీ రూల్స్ ప్రకారం టీమిండియా జెర్సీపై కేవలం ఛాంపియన్స్ ట్రోఫీ లోగోను మాత్రమే ముద్రిస్తాం.” అని చెప్పారు.

# సెమీస్‌కు సిన్నర్, షెల్టన్

తొలిఅడుగు ,ఆస్ట్రేలియ : ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీ పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లోకి టాప్‌సీడ్, ఇటలీకి చెందిన జెన్నిక్ సిన్నర్, అమెరికాకు చెందిన 21వ సీడ్ షెల్టన్ సెమీస్‌కు చేరారు. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో సిన్నర్ 6-3, 6-2, 6-1తో 8వ సీడ్, ఆస్ట్రేలియాకు చెందిన డి-మినర్‌ను వరుససెట్లలో చిత్తుచేశారు. సంచలన విజయాలతో క్వార్టర్స్‌కు చేరిన స్థానిక ఆటగాడు టాప్‌సీడ్ ప్లేయర్‌కు అడ్డుకట్ట వేయలేకపోయాడు. ఇక షెల్టన్ 6-4, 7-5, 4-6, 7-5(7-4)తో ఇటలీకే చెందిన అన్‌సీడెడ్ ఆటగాడు సొనేగోను ఓడించాడు. ఇక మహిళల సింగిల్స్ సెమీఫైనల్లోకి 2వ సీడ్, పోలండ్‌కు చెందిన ఇగా స్వియాటెక్, 19వ సీడ్, అమెరికాకు చెందిన మడిసన్ కీస్ ప్రవేశించారు. బుధవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో స్వియాటెక్ 6-1, 6-2తో అమెరికాకు చెందిన 8వ సీడ్ నవ్వారోను చిత్తుచేయగా.. కీస్ 3-6తో తొలిసెట్‌ను కోల్పోయినా.. ఆ తర్వాత రెండుసెట్లను 6-3, 6-4తో ముగించి సెమీస్‌కు చేరింది.



# ఇంగ్లండ్‌పై వరుణాస్త్రం!



తొలిఅడుగు,: ఇంగ్లండ్ : ఈడెన్ గార్డెన్స్‌లో తొలుత టీమిండియా బౌలర్ వరుణ్ చక్రవర్తి స్పిన్ మాయాజాలానికి తోడు.. బ్యాటర్ అభిషేక్ శర్మ ధనా ధన్ బ్యాటింగ్‌తో చెలరేగడంతో ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టి20లో టీమిండియా ఘన విజయం సాధించింది. తొలుత వరుణ్ చక్రవర్తి(3/23)కి తోడు అర్ష్‌దీప్, హార్దిక్, అక్షర్ రెండేసి వికెట్లతో రాణించడంతో ఇంగ్లండ్ జట్టు 132పరుగులకే ఆలౌటౌటైంది. ఆ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో అభిషేక్ శర్మ(79బీ 34బంతుల్లో 5ఫోర్లు, 8సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగా ఆడి మ్యాచ్‌ను 12.5ఓవర్లలోనే ముగించారు. టాస్ గెలిచిన భారత్.. తొలుత బౌలింగ్‌కే మొగ్గు చూపింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నమ్మకాన్ని ఏ ఒక్క బౌలర్ వమ్ము చేయలేదు. అర్ష్‌దీప్, హార్దిక్, వరుణ్ చక్రవర్తి, అక్షర్ వికెట్లు చేజిక్కించుకోవడంలో సఫలమయ్యారు. ఇంగ్లండ్ కెప్టెన్ బట్లర్(68) అర్ధసెంచరీ మినహా.. మిగతా ఏ ఒక్క బ్యాటర్‌నూ క్రీజ్‌లో నిలదొక్కుకునే అవకాశం భారత బౌలర్లు ఇవ్వలేదు. తొలి ఓవర్లోనే ఓపెనర్ ఫిలిప్ సాల్ట్ డౌకౌట్ అయ్యాడు. అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో కీపర్ సంజూ శాంసన్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ తర్వాత కెప్టెన్ జోస్ బట్లర్ మరో ఓపెనర్ బెన్ డకెట్‌కు జతగా క్రీజులోకి వచ్చాడు. కానీ మూడో ఓవర్ ఐదో బంతికి బెన్ డకెట్(4) కూడా పెవిలియన్‌కు చేరాడు. అర్షదీప్ బౌలింగ్ లోనే రింకూ సింగ్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. అనంతరం మరో బౌలర్ వరుణ్ చక్రవర్తి తన విశ్వరూపం చూపించాడు. ఎనిమిదో ఓవర్ మూడో బంతికి హ్యారీ బ్రూక్‌ను, ఐదో బంతికి లియామ్ లివింగ్‌స్టోన్‌ను ఔట్ చేసి పెవిలియన్‌కు పంపాడు. భారత బౌలర్లలో ఆర్ష్‌దీప్, హార్దిక్, అక్షర్‌కు రెండేసి, వరుణ్ చక్రవర్తికి మూడు వికెట్లు దక్కాయి. స్వల్ప లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో సంజు(26), అభిషేక్(79) ధనా ధన్ బ్యాటింగ్‌తో మెరిసారు. అభిషేక్ శర్మ కేవలం 20 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసుకున్నాడు. కెప్టెన్ సూర్యకుమార్(0) నిరాశపరిచినా.. తిలక్‌వర్మ(19), హార్దిక్(3) మరో వికెట్ కోల్పోకుండా మ్యాచ్‌ను ముగించారు. ఇంగ్లండ్ బౌలర్లలో అర్చర్‌కు రెండు, రషీద్‌కు ఒక వికెట్ దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ వరుణ్ చక్రవర్తికి లభించగా.. ఐదు టి20ల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యతలో నిలిచింది. రెండో టి20 చెన్నై వేదికగా శనివారం

# ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్ విడుదల..

# టాప్‌లో బుమ్రా, జడేజా

తొలిఅడుగు, ఢిల్లీ : ఐసీసీ తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో జస్ప్రీత్ బుమ్రా ప్రస్థానం కొనసాగుతోంది. క్రికెట్‌లో సుదీర్ఘమైన ఫార్మాట్‌లో బుమ్రా ప్రపంచ నంబర్‌వన్ బౌలర్‌గా కొనసాగుతున్నాడు. ఇదే సమయంలో ఆల్‌రౌండర్ల జాబితాలో రవీంద్ర జడేజా కూడా అగ్రస్థానంలో ఉన్నాడు. వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో పాకిస్థాన్ బౌలర్ నోమన్ అలీ తన అద్భుతమైన బౌలింగ్ చేసి టాప్ 10 బౌలర్ల జాబితాలోకి ప్రవేశించాడు. బుమ్రా తర్వాత పాట్ కమిన్స్ రెండో స్థానంలో ఉండగా, దక్షిణాఫ్రికా ఫాస్ట్ బౌలర్ కగిసో రబడ మూడో స్థానంలో ఉన్నాడు. బుమ్రా అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు క్రికెట్‌లో ప్రపంచ నంబర్‌వన్ బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్నాడు. ఆస్ట్రేలియాతో జరిగిన ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో బుమ్రా అద్భుత ప్రదర్శన చేశాడు. బుమ్రా 5 మ్యాచ్‌ల్లో మొత్తం 32 వికెట్లు పడగొట్టాడు. బుమ్రా మొత్తం రేటింగ్ పాయింట్లు ఇప్పుడు 908. బుమ్రా తర్వాత పాట్ కమిన్స్ 841 రేటింగ్ పాయింట్లతో రెండో స్థానంలో ఉండగా, కగిసో రబడ 837 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు. ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో అద్భుతంగా బౌలింగ్ చేసిన పాకిస్థాన్ బౌలర్ నోమన్ అలీకి ప్రమోషన్ లభించింది. ముల్తాన్‌లో జరిగిన తొలి టెస్టు మ్యాచ్‌లో నోమన్ తన బౌలింగ్‌తో విధ్వంసం సృష్టించి




మొత్తం 6 వికెట్లు పడగొట్టాడు. టెస్టు క్రికెట్‌లోని టాప్ 10 బౌలర్ల జాబితాలో నోమన్‌కు చోటు దక్కింది. పాక్ బౌలర్లు ఇప్పుడు మొత్తం 761 రేటింగ్ పాయింట్లను కలిగి ఉన్నాడు. ఇటీవలి కాలంలో నోమన్ సొంతగడ్డపై టెస్టు క్రికెట్‌లో మంచి ప్రదర్శన కనబరిచాడు. ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో బ్యాట్, బాల్ రెండింటిలోనూ మెరుగైన ప్రదర్శన చేయలేకపోయినప్పటికీ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ప్రపంచ నంబర్ వన్ ఆల్ రౌండర్‌గా కొనసాగుతున్నాడు. తాజా టెస్టు ర్యాంకింగ్స్‌లో జడ్డూకి 400 రేటింగ్ పాయింట్లు ఉన్నాయి. అదే సమయంలో దక్షిణాఫ్రికా స్టార్ ప్లేయర్ మార్కో జాన్సన్ రెండో స్థానంలో ఉన్నాడు. మెహందీ హసన్ 284 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో ఉన్నాడు.

# తొలి మ్యాచ్‌లో హైలైట్స్ ఇవే!

తొలిఅడుగ్లు,ఇంగ్లాండ్ : భారత్- ఇంగ్లాండ్ మధ్య జరిగిన తొలి టి20లో అత్యధిక స్కోరు నమోదవుతుందని అంతా భావించారు. జోస్ బట్లర్ నేతృత్వంలో బరిలోకి దిగిన ఇంగ్లండ్ జట్టు పూర్తిగా నిరాశాజనక ప్రదర్శన చేసింది. భారీ హిట్టర్లతో కూడిన ఆ జట్టు పరుగులు రాబట్టడంలో సక్సెస్ కాలేదు. టీమిండియా బౌలర్ల అద్భుత ప్రదర్శన ముందు ఇంగ్లిష్ బ్యాటర్లు నిలవలేకపోయారు. బట్లర్ మినహా ఎవరూ తమ స్థాయికి తగ్గ ప్రదర్శన ఇవ్వలేదు. భారత్ ఇంకా 43 బంతులు మిగిలి ఉండగానే ఇంగ్లాండ్‌ను ఏడు వికెట్ల తేడాతో ఓడించింది. బౌలింగ్, బ్యాటింగ్ తో అదరగొట్టిన భారత్ ఫీల్డింగ్ లోనూ అదరగొట్టింది. రింకు సింగ్, నితీష్ కుమార్ రెడ్డి అద్భుత క్యాచ్‌లతో ఆకట్టుకున్నారు.అర్ష్‌దీప్ సింగ్ బౌలింగ్‌లో కవర్స్‌లో బెన్ డకెట్‌ను క్యాచ్ అవుట్ చేశాడు. అర్ష్‌దీప్ సింగ్ వేసిన మూడో ఓవర్ ఐదవ బంతికి డకెట్ ఏరియల్ షాట్ ఆడాడు. బంతి కవర్స్ వైపు వెళుతుంది. అక్కడే ఉన్న రింకు సింగ్ వెనక్కి పరిగెత్తి తన రెండు చేతులను ముందుకు చాచి క్యాచ్ తీసుకున్నాడు.రింకు సింగ్ ఈ కష్టమైన క్యాచ్‌ను సులభంగా పట్టుకోవడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. ఎందుకంటే రింకు డై చేసినట్లు ఏ మాత్రం అనిపించలేదు. దీంతో బెన్ డకెట్ కేవలం 4 పరుగులు మాత్రమే చేసి పెవిలియన్ కు చేరాడు. దీని తర్వాత నితీష్ కుమార్ రెడ్డి అసాధారణ క్యాచ్‌ను అందుకున్నాడు. ఇంగ్లాండ్ టాప్ స్కోరర్ అయిన కెప్టెన్ జోస్ బట్లర్ క్యాచ్‌ను నితీష్ అద్భుతంగా ఒడిసి పట్టుకున్నాడు. అక్షర్ పటేల్ వేసిన ఇన్నింగ్స్ 17వ ఓవర్ రెండవ బంతికి బట్లర్ స్క్వేర్ లెగ్ వైపు ఏరియల్ షాట్ ఆడాడు. అయితే బట్లర్ కు టైమింగ్ కుదరలేదు. స్క్వేర్ లెగ్ బౌండరీ వద్ద ఉన్న నితీష్ రెడ్డి ముందుకు పరిగెత్తి గాల్లోకి దూకి తన రెండు చేతులను ముందుకు చాచి గ్రాస్ కి దగ్గరగా క్యాచ్ తీసుకున్నాడు. అయితే నితీష్ క్యాచ్ పట్టాడో లేదో తెలియక